# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం । 18 । మార్చి । 2024 । పేజీలు : 8




### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

గట్టమ్మ ఆలయంలో న్యాయమూర్తి ఆరాదే పూజలు



4 లో



# విజయోస్తు....

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 17, మేజర్ న్యూస్: పదో తరగతి పరీక్షల కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం సిద్ధమైంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పరీక్ష లకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. నేటి నుంచి అనగా ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు జరగనున్న పదో తరగతి పరీక్షల కు విద్యా శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హనుమకొండ జిల్లాలోని 316 ప్రభుత్వ, ప్రైవేట్ , ఎయిడెడ్ పాఠశాలల్లో 12,032 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వరంగల్ జిల్లాలో 54 కేంద్రాల ను ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లాలో 9455 మంది విద్యార్థులు పరీక్ష

**నేటి నుంచి పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా ఏర్పాట్లు**





## నామినేటెడ్‌కు గ్రీన్ సిగ్నల్

- ఉమ్మడి జిల్లాకు పెద్ద పీట
- కుడా చైర్మన్‌గా ఇనగాల
- జంగాకు ఆయిల్ సీడ్స్, గ్రోవర్స్
- బెల్లయ్య నాయక్‌కు గిరిజన కో ఆపరేటివ్
- పొడెం వీరయ్యకు ఫారెస్ట్ డెవలప్ మెంట్
- అయితకు స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ సంస్థ

2 లో

## మానుకోట పార్లమెంటులో త్రిలోక్ నాయకుల త్రిముఖ పోటీ







- పార్టీల కసరత్తు...అభ్యర్థుల కుస్తీ...
- ముగ్గురు అనుభవితులే
- మాళోత్ కవిత సపోరిక బలరాం నాయక్న అజ్మీర సీతారాం నాయక్, ఓడగానే పార్లమెంటు నియోజకవర్గాన్ని వదిలి
- ప్రజా మమేకతకు ఆమడ దూరంలో పోరిక బలరాం నాయక్
- పదవి ముగియగానే పార్లమెంటు నియోజక వర్గాన్ని వదిలిన అజ్మీర సీతారాం నాయక్.అవకాశాల కొరకు అధినేతల చుట్టూ ప్రదక్షిణలు
- కవితకు కుటుంబ పాలన అపవాదు,చుట్టూ ఉన్న నలుగురితోనే చిక్కెదురు

2 లో

## పదవతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలి

జిల్లాను ముందు వరుసలో నిలపాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



2 లో

# విజయోస్తు....

రాయనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష లు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. హనుమకొండ జిల్లాలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్లను, వరంగల్ జిల్లాలో మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ల ను నియమించినట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పరీక్షల కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. అన్ని పాఠశాలలకు హాల్ టికెట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు.

### కేంద్రాల్లో అన్ని వసతులు...

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యా శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష హాలులో వెలుతురు, తాగునీటి వసతి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను ఆయా పోలీస్ స్టేషన్ నుంచి పరీక్ష సమయానికి కంటే ముందుగా తీసుకు వచ్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు తో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్ల ను మూసి వేయాలని అధికారులకు సూచించారు. నిర్దేశించిన సమయం కంటే ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రాలోకి అనుమతించనున్నారు. ఇంతకు మించి లేటుగా వస్తే మాత్రం పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. చివరి నిమిషం లో ఇబ్బంది తలెత్త కుండా విద్యార్థులు పరీక్షా సమయాని కంటే ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

## నామినేటెడ్‌కు గ్రీన్ సిగ్నల్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సూర్య 17, మేజర్ న్యూస్: నామినేటెడ్ పదవులకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పార్టీ కోసం పని చేసిన నేతలకు కాంగ్రెస్ అధిష్టానం నామినేటెడ్ పదవులను కట్టబెట్టింది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్ద పీట వేసింది. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ శాసన సభ నియోజకవర్గాల నుంచి పార్టీ టికెట్ ఆశించి నిరాశ చెందిన నేతలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించింది. శనివారం రాత్రి 37 కార్పొరేషన్ల కు చైర్మన్ లను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్ద పీట వేసింది. ముఖ్యంగా పరకాల, వరంగల్ పశ్చిమ, మహబూబాబాద్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశించిన ఇనగాల వెంకట్రాంరెడ్డి, జంగా రాఘవరెడ్డి, బెల్లయ్యనాయక్ , భూపాలపల్లి కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు అయిత ప్రకాష్ రెడ్డి కి నామినేటెడ్ పోస్టులు దక్కాయి. శాసన సభ ఎన్నికల సమయంలో అవకాశం దక్కని వారికి కాంగ్రెస్ అధిష్టానం పారర్టీ అధికారం లోకి రా గానే నామినేటెడ్ పదవుల్లో ఛాన్స్ ఇస్తామని హామి ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చెప్పిన ప్రకారం నడుచుకున్న నేతలకు ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులు దక్కుతున్నాయనేది తాజా ఉత్తర్వుల ద్వారా వెల్లడైంది.

## పదవతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలి

### జిల్లాను ముందు వరుసలో నిలపాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని10వ తరగతి విద్యార్థి దశకు కీలక మలుపని, విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా విద్యార్థులకు సూచించారు. 18వ తేదీ సోమవారం నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, మన జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండ సజావుగా, సక్రమంగా పరీక్షలు రాయాలని సూచించారు. సంవత్సరం పాటు విద్యార్థులు ఎంతో కృషి, పట్టుదలతో చదువుకున్నారని, ముఖ్యంగా పరీక్షల సమయంలో వత్తిడికి గురికావొద్దని ఆయన తెలిపారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రేపటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల నిర్వాణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి మన జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షించారు.

# మానుకోట పార్లమెంటులో త్రిలోక్ నాయకుల త్రిముఖ పోటీ

డోర్నకల్ ప్రతినిధి మార్చి17 మేజర్ న్యూస్ ( సూర్య): మానుకోట పార్లమెంటుకు ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయడంతో రాజకీయ వేడి మొదలైంది.ముగ్గురు అనుభవితులు కావడం తో కవిత రెండవ సారి, బలరాం మూడవ సారి, సీతారాం నాయక్ రెండవ సారి బరిలోకి దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బలరాం నాయక్ టికెట్ దక్కించుకోగా,బి ఆర్ ఎస్ పార్టీ తరపున సిట్టింగ్ ఎంపీ గా ఉన్న మాళోత్ కవిత మరోసారి మానుకోట బరిలో నిలబడనుంది. వ్యక్తిగత ఓటుబ్యాంకు తో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ వందరోజులలో ఆరు గ్యారంటీలు పూర్తిచేస్తామని చేయకుండా కాలయాపన చేస్తూ , ప్రజాపాలన అంటూ ప్రజలను మోసం చేసిందని విమర్శిస్తూ మరోసారి గెలుపు కోసం పోరాడుతున్నారు.కారుదిగి ఇటీవలే కమలం గూటికి చేరి కాషాయరంగు పులుముకున్న మాజీ ఎంపి అజ్మీర సీతారాం నాయక్ బిజెపి టికెట్ దక్కించుకున్నారు.సుమారు పదిహేనేళ్ల క్రితం 2009 పార్లమెంటు పునర్విభజన చట్టం ప్రకారం నూతన పార్లమెంటు సెగ్మెంట్ గా ఏర్పడింది.అంతకు ముందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంతర్భాగంగా ఉండేది.ఎస్టీ రిజర్వుడు గా ఉన్న మానుకోట పార్లమెంటు సెగ్మెంట్ ఉమ్మడి జిల్లాలోని మానుకోట, డోర్నకల్ నర్సంపేట,ములుగు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు, పినపాక, భద్రాచలం మొత్తం ఏడు నియోజకవర్గాల సమ్మిళితంగా ఏర్పడింది.తొలిసారిగా కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఇక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు.అప్పట్లో కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో కేంద్ర మంత్రి గా అవకాశం వచ్చింది.ఆ తర్వాత జరిగిన 2014 ఎన్నికలలో భారాస అభ్యర్థి సీతారాం నాయక్ చేతిలో, మరోసారి 2019లో భారాస అభ్యర్థి మాళోత్ కవిత చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఆరు గ్యారంటీ లలో ఒక్కొక్కటిగా అమలవుతుండటంతో మానుకోట పార్లమెంటు సెగ్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థిత్వానికి 47 మంది దరఖాస్తు చేసుకోగా బలరాం నాయక్ టికెట్ దక్కించుకున్నారు.ఎలాగైనా ఈ సారి గెలిచి తీరాలని బలరాం భావిస్తున్నారు.మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో 15,24986 మంది ఓటర్లు ఉండగా మహిళలు అత్యధికంగా ఉన్నందున అభ్యర్థుల గెలుపు ఓటములను మహిళా మణులే కీలకం కానున్నారు.

### అభ్యర్థుల బలాలు .

ఏడు నియోజకవర్గాలలో ఏ ఊరి లో సైతం పేరు పెట్టి పిలువగలిగే చనువు, పలకరింపు,ఇట్టే కలిసి పోవడం అధికార పక్షాన్ని ఎండగడుతూ తనదైన శైలిలో దూసుకుపోతున్న మాళోత్ కవిత కు అధనపు బలం.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం,బలరాం ఒక సారి గెలుపు.రెండు సార్లు ఓటమి తో కొంత సానుభూతి కలిసి వచ్చే అంశం గా తెలుస్తోంది సీతారాం నాయక్.విధ్యా వంతడు, ప్రొఫెసర్ గా,ఉధ్యమ కారునిగా గుర్తింపు ఉన్న ఆయనకు ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల్లో బిజెపి గాలి తో కొంత కలిసి వచ్చే అంశం గా తెలుస్తోంది.

### బలహీనతలు.

బలరాం నాయక్ ఎలక్షన్ అనగానే రావడం తరువాత నియోజకవర్గం వైపు తొంగి చూడకపోవడం, ఇక్కడి ప్రజలతో మమేకం కాలేకపోవడంతో కొంత వ్యతిరేకత చోటు చేసుకుంది. సీతారాం నాయక్.తన పదవి పూర్తవగానే పార్లమెంటు నియోజకవర్గాన్ని, క్యాడర్ ను వదిలి అవకాశాల కోసం అధినేతల చుట్టూ ప్రదక్షిణలు చేసి చివరాకరికి టికెట్ రాకపోవడంతో తన స్వార్థం కోసం పార్టీ మారిన ఆయనకు ఎదురీత తప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు

### మాళోత్ కవిత

బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ కి నేతల వలసలు పెరుగుతున్న నేపథ్యం ఒక వంతు, అయితే చుట్టూ పెట్టని కోటలా ఉన్న ఆనలుగురి తో పాటు మండలాల ఏజెంట్గిరి,చెవులో బాకాలూదిన వారికే ప్రాధాన్యత ఇవ్వడం, అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన రాజకీయ పరిణామాలు ఆమెకు కొంత ఎదురు దెబ్బేనని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులు, ఆదివాసీలు అత్యధికంగా ఉన్న పార్లమెంటు సెగ్మెంట్ లో అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించేది వీరేనని స్పష్టంగా తెలుస్తుంది.



## శివనగర్ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

వరంగల్ టౌన్, మార్చి 17, సూర్య న్యూస్: వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నాడు ఆర్యవైశ్య. సంఘం కమ్యూనిటీ హాల్లో జరిగింది. నూతన అధ్యక్షులుగా మంచాల కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా అంచురి కిషోర్ కుమార్ కోశాధికారిగా ఐత కృష్ణమూర్తి ఆర్యవైశ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్గా శ్రీధర్ ప్రధాన కార్యదర్శిగా ప్రతాపని రవీందర్ కోశాధికారిగా జగదీశ్వర్ ఎన్నికయ్యారు. అదేవిధంగా పరపతి సంఘం అధ్య క్షులుగా ఉపగల్లు సుధాకర్ ప్రధాన కార్యదర్శిగా వంగ పల్లి అశోక్ కోశాధికారిగా శ్రీనివాసులు ఎన్నుకున్నార. ఈ సందర్భంగా అధ్యక్షులు మంచాల కృష్ణమూర్తి మాట్లాడు తూ హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నట్లుజి తీర్మానం చేశారు ఆ తదుపరి ఆర్యవైశ్య మిత్ర బృందం అధ్యక్షులు దుబ్బ శ్రీని వాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యు లను శాలువాతో సన్మానించారు. ఇదే కార్యవర్గాన్ని గత పది సంవత్సరాలుగా ఎన్నుకోవడం హర్షనేమన్నారు,



## పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 17 ,సూర్య న్యూస్: జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ (కోడ్ ) ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.తదుపరి ప్రజావాణి కార్యక్రమ తేదీల వివరాలను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వెల్లడించడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లాలోని ప్రజలు గమనించి ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు, ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయమునకు రావద్దని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మచ్చ రాములకు ఆర్థిక సాయం



పెద్ద వంగర మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య: చిట్యాల గ్రామంలో ఎస్సీ కాలనీ నివాసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మచ్చ రాములు భార్య ఆరోగ్య పరిస్థితి బాగాలేక చనిపోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి చిట్యాల గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు వారికి ఆర్థిక సహాయం ఐదు వేల రూపాయలు అందజేసినారు ఇట్టి కార్యక్రమంలో యూత్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్లు ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు ఈదురు సత్యనారాయణగాదె యాకయ్యఈదురు ముత్తయ్యరాంపాక రాములుఈదురు చిన్న సైదులు ఈదురు సతీషఈదురు మదర్ఈదురు మోహన్ఈదురు యాకయ్య మేస్త్రి ఈదురు సోమయ్యఈదురు చిన్న వెంకన్న గాదె శ్రీకాంత్ ఈదురు యాకయ్య ఈదురు ఐలయ్య ఈదురుపల్లి యాకయ్య ఈదురు యాకయ్య జబ్బురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉంది

### జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, టౌన్, మార్చి17, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం నాడు కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో మహబూబాబాద్ ఎస్టి-16, నియోజకవర్గ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహించుటకు షెడ్యూల్ ప్రకటించినందున, పార్లమెంట్ పరిధిలోని (7) నియోజకవర్గాలలో మొత్తం ఓటర్లు (1528419), మందికాగా అందులో (745554) పురుష ఓటర్లు, (781339) మహిళా ఓటర్లు, (105) థర్డ్ జండర్స్ ,(1421) సర్వీస్ ఓటర్లు, ఉన్నారు,పార్లమెంట్ పరిధిలోని (1158) ప్రాంతాలలో (1783) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో (7) చెక్ పోస్టులు, ఏర్పాటుచేసి, వివిస్టి , ఎస్ఎస్ టి, బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తుందన్నారు, ఎన్నికల





నిర్వహణకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం సి ఎం సి, ఎక్స్పెండేచర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, స్వీఫ్ ఆక్టివిటీస్ , లకు సంబంధించి తదితర (16) మంది నోడల్ అధికారులను నియమించామన్నారు, అన్ని పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయిలో వసతులు కల్పించామని, పోలింగ్ పర్సన్స్ కి ఇప్పటికే రెండు దఫాలలో శిక్షణ తరగతులు నిర్వహించామని, జిల్లా ఎన్నికల కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు, ఏదైనా ఫిర్యాదులు సమస్యల పరిష్కారం కోసం సివిజి, యాప్ (1950) ద్వారా తెలిపితే పరిష్కరిస్తామన్నారు, రాజకీయ పార్టీల ప్రచార, సభల అనుమతులు సకాలంలో సరైన దరఖాస్తు చేసుకుంటే, ఎన్నికల నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు, సోషల్ మీడియా లలో ఫేక్ న్యూస్ లు సృష్టిస్తే ఎన్నికల సంఘం గైడ్లైన్స్ ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లాలో 16 - మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంటు లోక్ సభ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. అనంతరం మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) పోలింగ్ కేంద్రాలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల పర్యటనలు, సభల అనుమతులు, ఎన్నికల నిర్వహణకు సంబంధించి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నుండి మార్నేని వెంకన్న, టిడిపి నుండి రామారావు, ఆర్డిఓ అలివేలు, ఎన్నికల సూపరింటెంట్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఉచితవైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### అంబటి అజయ్ కుమార్

నెల్లికుదురు మార్చి 17 మేజర్ న్యూస్(సూర్య): ఉచిత వైద్య శిబిరంలోప్రజలందరూ పాల్గొనడంతో అనూహ్య స్పందన లభించిందని డాక్టర్ అంబటి అజయ్ కుమార్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోగ్రామపంచాయతీ కార్యాలయం వద్దధాత్రి ఆర్థోపెడిక్ అండ్ సైకియాట్రిహాస్పటల్ ఆధ్వర్యంలోనెల్లికుదురు గ్రామానికి చెందిన మైత్రి హాస్పిటల్ ఫార్మసీసిబ్బంది మద్ది ఉమేష్ సహకారంతోడాక్టర్ అంబటి అజయ్ కుమార్,దేవుళ్ళపల్లి నమ్రత ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి,రోగులకు మందులు పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ వైద్య సేవల కొరకు వచ్చిన ప్రతి ఒక్కరికిఉచితంగా పరీక్షలు నిర్వహించామని, 40 సంవత్సరాల పైబడిన వారికి2000 విలువగల ఎముకలద్రుడత్వ పరీక్షలుఉచితంగా నిర్వహించామని అన్నారు.వైద్య శిబిరానికి సుమారుగా 250 మందివైద్య సేవలువినియోగించుకున్నారనివారికి అవసరమైన మందులు పంపిణీ చేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బందితోట రాహుల్,మాధురి అక్షయ విద్యా,రాకేష్ తదితరులు ఉన్నారు.

## కోట గుళ్ళ భవాని మాతకు రూ. 5.వేలతో గాజుల బహూకరణ



గణపురం, మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ భవాని మాతకు గణపురం మండల కేంద్రానికి చెందిన హరిప్రియ కంగన్ హాల్ నిర్వాహకులు సంగెపు మానస సతీష్ కుమార్ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా రూ.5 వేలతో ఏడాదికి సరిపడా గాజులను ఆలయానికి బహుకరించారు. ప్రతి సంవత్సరం సతీష్ దంపతులు ఆలయానికి గాజులను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు నరేష్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. భవాని మాతకు గాజులను బహూకరించిన సతీష్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి17,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ (కోడ్ ) ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తదుపరి ప్రజావాణి కార్యక్రమ తేదీల, వివరాలను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వెల్లడించడం జరుగుతుందని అన్నారు.కావున జిల్లాలోని ప్రజలు గమనించి ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు, ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయమునకు రావద్దని ఆయన కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోపాల్ నాయక్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నూతన వధూవరులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు.చెన్నారావుపేట మండలం కాల్ నాయక్ తండాకి చెందిన కాంగ్రెస్ నాయకులు భూక్య వీరస్వామి-సరోజ దంపతుల కుమార్తె రాజేశ్వరి -సతీష్ ల వివాహ వేడుకకు ఆదివారం హాజరై నూతన వధూవరులకు తన ఆశీర్వాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు గోవింద్ నాయక్, దినాకర్, తదితరులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

**నీటి సమస్య ఉన్న వార్డు ల్లో బోర్ మోటార్ ల ద్వారా నీటి సరఫరా**

**జోన్ల వారిగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ లను శుద్ధి చేయాలి**

**ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలి**

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్: వేసవిలో పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి సమస్య లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు ఆదివారం జిల్లా కలెక్టర్ సంబందిత మునిసిపల్ అధికారులతో నీటి సరఫరా పై నేరుగా ప్రజలను అడిగి తెలుసు కోవడానికి భూపాలపల్లి పట్టణం లోని 25 వ వార్డ్, 19 వార్డుల్లో సుడిగాలి పర్యటన చేశారు ఈ కార్యక్రమంలో ముందుగా కారల్ మార్క్స్ కాలనీ 25 వార్డ్ ను మునిసిపల్ అధికారులతో సందర్శించి వార్డ్ ప్రజలను నీటి సరఫరా పై స్వయంగా అడిగి తెలుకున్నారు ఇంట్లో.ఉండే కుటుంబ సభ్యుల సంఖ్య నీటి వినియోగం,ప్రతీ రోజు నల్లా ల ద్వారా నీరు ఎంత సేపు వస్తుందనే విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు అనంతరం బస్టాండ్ సమీపంలోని 9 లక్షల లీటర్ల నిలువ నీరు సామర్ధ్యం కలిగిన వాటర్ ట్యాంక్ ను సందర్శించి ట్యాంక్



శుభ్రపరిచి ఆ తేదీని ట్యాంక్ ఫిల్లర్ పై రాయాలని ఇందుకనుగుణంగా ఒక రిజిస్టర్ మెయింటైన్ చేయాలని అలాగె ట్యాంక్ చుట్టు చెత్త లేకుండా చదును చేసి శుభ్రంగా ఉంచాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు భూపాలపల్లి పట్టణంలో జోన్ ల వారిగా జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేసిన 6 ట్యాంక్ లను వారనికొక సారి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచి పట్టణ ప్రజలకు కలిషితం లేని శుభ్రమైన మంచినీటిని అందించాలని అన్నారు నీటి సమస్య ఎక్కువ ఉన్న వార్డులను గుర్తించి బోర్ మోటార్ల ద్వారా నీటి సరఫరా చేయాలని పట్టణ ప్రజల కు నీటి సమస్య లేకుండా ఈ 4 నెలలు మునిసిపల్ సిబ్బంది ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని నీటి సరఫరా చేస్తున్న క్రమంలో పైపులు ఎక్కడైన లీక్ అయిన పగిలి పోయినా వెంటనే గ్రిడ్ ఇంజనీర్ కు సమాచారం అందించి తక్షణమే మరమ్మతులు చేపట్టే విదంగా జాగ్రత్తలు తీసుకోవాలని మునిసిపల్ అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ కె, వేంకటేశ్వర్లు,మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, టి ఏ సునీల్,ఏ ఈ పాల్గొన్నారు.





## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

**ఘట్టమ ఆలయంలో న్యాయమూర్తి ఆరాదే పూజలు**

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 17 (మేజర్ న్యూస్) : రామప్ప పర్యటన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని గట్టమ్మ ఆలయంలో ఆదివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే కి గట్టమ్మ దేవాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమ్మక్క సారలమ్మ ప్రతిమ (మేమెంటో) ను అందచేసి స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సైతం పూల మొక్కతో న్యాయమూర్తికి స్వాగతం పలికారు .



### పార్లమెంట్ ఎన్నికల సజావుగా నిర్వహణకు

# ప్రతి ఒక్కరు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

వరంగల్ జిల్లా ప్రతినిది మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య)భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కోరారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు.రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల



నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

**సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ...**

భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు.అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, డి.పి.అర్. ఓ . ఆయుబ్ అలీ, ఆర్డీఓ లు సిదం దత్తు, కృష్ణవేణి, ఇతర అధికారులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలి



## పిడిఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఇ,శ్రీశైలం

కొత్తగూడ, మార్చి 17 (మేజర్ న్యూస్ (సూర్య): సిపిఐ(ఎం- ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికొచ్చీ రాగానే పూసపల్లి కుట్ర కేసు ను బనాయించిందని, ఇది అత్యంత,దుర్మార్గమైనదని,ప్రజాపాలనగా చెప్పుకొంటున్న కాంగ్రెస్ పాలన బీజేపీ, బీఆరెస్ పాలనల కొనసాగింపుకు నిదర్శనమని పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ. శ్రీశైలం అన్నారు. ఆదివారం రోజున సిపిఐ యమ్ ల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం లో పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన పోస్టర్స్ ను, ఆవిష్కరించారు. అనంతరంశ్రీశైలం,మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ తదితరులను,ఖమ్మం,సమీపంలో ఫిబ్రవరి 14న అరెస్టుచేసి, 17న రిమాండ్ చేసారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు పరిసరాలలోని పూసపల్లి వద్ద అరెస్టును చూపించిన రిమాండ్ రిపోర్టులో తప్పుడుపద్ధతులకు, పోలీసులు పాల్పడి, ఈ కేసులో మొత్తం సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, అగ్రనాయకత్వాన్ని ఇరికించారని అన్నారు. సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, ఉభయ తెలుగు రాష్ట్రాల రాష్ట్ర కార్యదర్శులతో పాటు గత 40-50 సంవత్సరాలుగా బహిరంగంగా ప్రజాసంఘాలల్లో పనిచేస్తున్న నాయకులను యీ కేసులో ఉద్దేశపూర్వకంగానే కావాలనే యిరికించారని అన్నారు. మా పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావును, పార్టీ రాష్ట్ర నాయకులు, 'రైజింగ్ న్యూడెమోక్రసీ' సహ సంపాదకులుగా పనిచేస్తున్న కామ్రేడ్ కె. గోవర్ధన్, బయ్యారం మాజీ జెడ్పిటిసి, అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న కామ్రేడ్ గౌని ఐలయ్య, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జె.సీతారామయ్య, తదితరులపై, రాజద్రోహం,అక్రమ ఆయుధాల చట్టంలోని పలు సెక్షన్ల క్రింద కేసును మోపారని, పోలీసులు అల్లిన యీ కట్టుకథలను ప్రజలు, ప్రజాస్వామి కవాదులందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. గత 40-50 సంవత్సరాల నుండి వివిధ ప్రజా సంఘాలలో పూర్తి స్థాయి నాయకులుగా, కార్యకర్తలుగా పనిచేస్తున్న వారిని నిషేధిత పార్టీకి చెందిన వారిగా చూపడం అత్యంత దుర్మార్గమైనదని, బలమైన విద్యార్థి, కార్మిక, రైతు-కూలీ, మహిళా, యువజన, సాంస్కృతిక సంఘాలను కలిగి అనేకానేక ఉద్యమాలను, పోరాటాలను, ఆందోళనలను నడిపిన న్యూడెమోక్రసీ నాయకులను నిషేదిత నక్సలైట్ పార్టీకి చెందిన వారిగా పేర్కొనడం హాస్యాస్పదమని అన్నారు.ప్రజాస్వామిక పాలన సాగిస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలి తప్పుడు కేసులను బనాయించటం, నిర్బంధ, అప్రజాస్వామి కపాలనకుపూనుకోవటం గర్హనీయమని,పూసపల్లి కుట్రకేసును బేషరతుగా ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈయొక్క పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ యమ్ ల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు గజ్జి,సోమన్న. మంగన్న,లక్ష్మయ్య, వెంకన్న. బంగారి లక్ష్మయ్య, ఐలక్క,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీలో గుర్తుతెలవని యాచకుడు మృతి

## మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

తొర్రూర్ మార్చ్ 17 మేజర్ న్యూస్ సూర్య (సూర్య): ఓ యాచకుడు మృతి చెందిన సంఘటన తొర్రూరు మున్సిపాలిటీలో ఆదివారం చోటుచేసుకుంది గత 2 నెలలుగా ఓ యాచకుడు తొర్రూరు పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ కూలి పని సాగిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు ఆదివారం యాచకుడు మృతి చెందాడు అన్న విషయం తెలుసుకున్న కమిషనర్ మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించగా సిబ్బంది సంఘటనస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత 2 నెలల నుండి ఒక యాచకుడు తొర్రూర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ బిక్షాటన.





కూలి పని పోతు జీవనం కొనసాగిస్తున్నాడని అన్నారు. విషయం తెలుసుకున్న మేము ఘటనాస్థలికి చేరుకుని మున్సిపల్ సిబ్బంది మరియు పోలీస్. మెడికల్ డిపార్ట్మెంట్ సహకారంతో యాచకుడి మృతదేహాన్ని తొర్రూర్ పోస్టుమార్టం సెంటర్ కు చిరునామా నిమిత్తం తరలించామన్నారు అదేవిధంగా ఓ యాచకుడు మృతి పట్ల స్పందించిన మున్సిపాలిటీ సిబ్బందికి పోలీసు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్. సి హెచ్ ఓ రాజ్ కుమార్. వార్డ్ ఆఫీసర్ ఆఫీసర్ దేవేందర్. బిక్షపతి. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## గుత్తి కోయగుడాన్ని సందర్శించిన పోలీసులు పసర సిఐ శంకర్

గోవిందరావుపేట, మార్చి 17 (మేజర్ న్యూస్ సూర్య) : చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని పసర సిఐ శంకర్ హెచ్చరించారు. పసర కమ్యూనిటీ పొలిసింగ్ లో భాగంగా పసర సిఐ శంకర్, ఎస్సై అచ్చ కమలాకర్లు తమ సిబ్బందితో కలిసి పసర పరిధిలోని మచ్చపూర్ గుత్తికోయ గ్రామంను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదు అని, అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకుండ ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామంకు వస్తే తమకు సమాచారం అందించాలని తెలియచేసారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంలో ఎస్సై కమలాకర్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత మేరకు వాటిని తిరుస్తామని హామీ ఇవ్వటం జరిగింది.

# ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

## ఎరుకల కార్పొరేషన్ చైర్మెన్ పదవిని రాయపురం సాంబయ్యకి కేటాయించాలి

## ఏకలవ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కార్పొరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం హర్షనీయమని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ఏకలవ్య కుటుంబ సభ్యుల పక్షాన ఏకలవ్య సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్, మండల అధ్యక్షులు పులిశేరు జంపయ్యలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఎరుకల సామాజిక వర్గాన్ని గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు.ఏకలవ్య ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్యకి కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు. రాయపురం సాంబయ్య రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరుకల సమాజాన్ని చైతన్య పరుస్తూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర వహించడం జరిగిందని ఆయన అన్నారు.అలాగే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ పరంగా వెనుకబడిన వర్గాన్ని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన రాయపురం సాంబయ్య కి ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి మా ఎరుకల సామాజిక వర్గానికి పెద్ద పీట వేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్కలను విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం సభ్యులు పల్ల కొండ తిరుపతి, పులిశెరు రాజేందర్,పులిశేరు వెంకటేష్, పల్లకొండ మల్లయ్య, సారయ్య, నర్సయ్య, సురేష్, సాంబరాజు, కట్ట రాకేష్ లు పాల్గొన్నారు.

# అందరి సంక్షేమమే మోడీ లక్ష్యం




## బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 17 (మేజర్ న్యూస్): దేశంలోని ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. భారతీయ జనతా పార్టీ ములుగు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పాల్గొని మాట్లాడుతూ అంత్యోదయ మూల సూత్రంతో దేశంలోని అట్టడుగు స్థాయి ప్రజలను ప్రధాన స్రవంతిలో చేర్చాలని లక్ష్యంతో బిజెపి ప్రయాణం మొదలైందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ స్ఫూర్తితో పేద ప్రజల కష్టాలు తగ్గించిందని, పేద ప్రజల జీవితాలను సుఖమయం చేసే పథకాలను గడిచిన 10 సంవత్సరాలను నిరంతరం అమలు చేసి చేపట్టిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని వారన్నారు. విద్య వైద్య, జీవన ప్రమాణాలపరంగా 2014 నుండి 25 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి పొందారని, భవిష్యత్ రోజుల్లో కూడా పేదల సంక్షేమమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన అందిస్తుందని వారు అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థి యొక్క గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కూడా కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి సంక్షేమ ఫలాలను బూత్ స్థాయిలో వివరించి, బూత్ కమిటీల బలోపేతం చేయాలని వారు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అడప బిక్షపతి, భూక్యా జవహర్ లాల్, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, శివగామి స్వప్న, పోదెం రవీందర్, కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, దొంతిరెడ్డి రవి రెడ్డి, మోర్చా అధ్యక్షులు చంద జ్యోతి, మహమ్మద్ యాకుబ్ పాషా, రాయికంటి పరమేశ్వర్, రుద్రారపు సురేష్, మండల అధ్యక్షులు గాదం కుమారస్వామి, పైడాకుల మల్లేష్, మద్దినేని తేజరాజ్, మల్లెల రాంబాబు, గాడిచర్ల రాజశేఖర్, పల్నాటి సతీష్, సీనియర్ నాయకులు పోల్సాని సునీల్ రావు, భర్తపురం నరేష్, సూర్యదేవర విశ్వనాథ్, గండేపల్లి సత్యం, లింగంపల్లి శ్రీనివాస్, గంగిశెట్టి రాజుకుమార్, రాయించు నాగరాజు, మెరుగు సత్యనారాయణ, బూర్గుల చంద్రమౌళి, కుమ్మరికుంట్ల నరసయ్,యలకావత్ రాజ్ కుమార్,బైకాని మహేందర్, వినుకోలు చక్రవర్తి, వావిలాల జనార్ధన్, గద్దల హరిబాబు, కర్ణ సంపత్, గూడెపు సంతోష్, కన్నెబోయిన వీరేందర్, బానోత్ దేవ్ సింగ్, కాసర్ల సురేష్, పత్తి నాగేశ్వరరావు, గొంగల్ల కట్టయ్య, కొత్తపెల్లి విజేందర్, బొజ్జ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

## నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణ చేపట్టాలి

### జిల్లా ఉప ఎన్నికల అధికారి జి. సంధ్యారాణి



వరంగల్ జిల్లా ప్రతి నిది మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిర్వహించాలని జిల్లా ఉప ఎన్నికల అధికారి జి. సంధ్యారాణి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతోసమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ముద్రించినప్పుడు లేదా ప్రచురించినప్పుడు తప్పనిసరిగా ప్రింటర్, ప్రచురణ కర్త పేర్లు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్లు ప్రింట్ లైన్ యందు స్పష్టంగా సూచించాలని, ముద్రించబడిన ప్రతులను ( ప్రింటడ్ మెటీరియల్ కాపీలను) 3 అదనపు ప్రింట్ లతో పాటు ప్రింట్ చేసిన మూడు రోజుల్లోపు ప్రచరణ కర్త నుండి పొందిన డిక్లరేషన్ తో సహా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నందు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127(ఏ) ప్రకారం పంపాలని తెలిపారు.జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ లు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రోఫార్మా లో సెక్షన్ 127 ఏ (2) ప్రకారం ప్రచురణకర్త నుంచి డిక్లరేషన్ పొందాలని, డిక్లరేషన్ పై ప్రచురణకర్త సంతకం, సూచించిన ఇద్దరు వ్యక్తులచే ధ్రువీకరించబడాలని, దీనిని జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ యజమాని ధ్రువీకరించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ కుటుంబానికి న్యాయం జరపాలి

### బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చందా జ్యోతి డిమాండ్



గోవిందరావుపేట, మార్చి 17 (మేజర్ న్యూస్ సూర్య): వేధింపులతో ఆత్మహత్యకు ప్రేరేపించిన సాహితీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చందా జ్యోతి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చంద జ్యోతి మాట్లాడుతూ హైదరాబాద్ హాస్టల్లో ములుగు జిల్లా వెంకటాపుర్ మండలానికి చెందిన సాహితీ అనే అమ్మాయి గురువారం రోజున ఫ్యానుకు ఉరి వేసుకొని చనిపోవడం జరిగింది. దానికి అధికార పార్టీ నేత కొడుకు వేధింపులే కారణమని వినిపిస్తున్న విషయాన్ని గుర్తించి సాహితికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిర్భయ చట్టాలు ఎన్ని వచ్చినా కూడా మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆ చావుకు కారణమైన వాళ్లకు సరైన శిక్ష విధించాలని మలుగు జిల్లా మహిళా మోర్చా నుంచి డిమాండ్ చేశారు. సాహితీ కుటుంబానికి సరైన న్యాయం జరగకపోతే మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షురాలు అజ్మీర వీరమ్మ, స్వరూప, జ్యోతి, రమ్య, సమ్మక్క, విజయ, రేణుక, రాజా శృతి, షాకి బుజ్జి మార్క్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.నాగిరెడ్డి

హనుమకొండ టౌన్, మార్చి 17, మేజర్ న్యూస్: ఈ నెలతో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా పేరుకపోయిన ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.నాగిరెడ్డి డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా పెండింగ్ డిఎ లను మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. 10వ,తరగతి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల కోసం సరైన వైద్యసౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా సిబ్బందికి కనీస వసతుల ఏర్పాటు పట్ల దృష్టి సారించాలని అధికారులను కోరారు. గతంలో రిటైరైన వారికీ ఇంతవరకు సరిగా బెనిఫిట్స్ అందలేదని ఈ మార్చి నుండి రిటైర్మెంట్ లు ఉన్నందున వారికి రావాల్సిన గ్రాట్యూటీ,కమ్యూటేషన్, లీవ్ ఎన్క్యాష్మెంట్ వంటి తదితరాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయినతిరుపతి, రాష్ట్రకార్యదర్శి రావులరమేష్, జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ముత్యాలరఘుపతి,గొడిశాలసత్యనారాయణ, సీనియర్ నాయకులు బిల్లసుబ్బరావు, రమేష్,లక్ష్మయ్య,కుమారస్వామి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ధరలకనుగుణంగా వేతనాలు నిర్ణయించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్




కురవి మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): పెరిగిన ధరల కనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల నోటిఫికేషన్ లను సవరించి వేతనాలను నిర్ణయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కురవి మండల కేంద్రంలో జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ 73 షెడ్యూల్ పరిశ్రమల్లో పని చేస్తున్న కోటి ఇరవై లక్షల మంది నష్టపోయే విధంగా కనీస వేతనాలు చాలా తక్కువగా నిర్ణయించారని తెలిపారు. పారిశ్రామిక వేత్తల ఒత్తిడికి తలొగ్గకుండా కనీస వేతనాలు 26 వేలుగా సవరించి జీవోలు విడుదల చేయాలని కోరారు. బి ఆర్ యస్ ప్రభుత్వం అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాల వల్లనే బి ఆర్ యస్ ప్రభుత్వం పడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని కోరారు. గ్రామ పంచాయితీ, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు మే నెలంతా ఒకేసారి సెలవులు ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, నాయకులు నాగభూషణం, గోపయ్య, చంద్రావతి, గోపమ్మ, శ్రీను, వనజ, జయమ్మ, పూర్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం నిర్వహించేందుకు అందరూ సహకరించాలి



## ఎన్నికల నియమావళికి సంబంధించి ఏడు కమిటీలను ఏర్పాటు చేశాం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## ఎన్నికల నిర్వహణకు 10 కంపెనీల కేంద్ర బలగాలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 17, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం నిర్వహించేందుకు అందరూ సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలు అన్నారు. అదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పార్లమెంట్ ఎన్నికలకు సంబం.ధించిన పలు వివరాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఏప్రిల్ 18వ తేదిన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుందని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏప్రిల్ 25వ తేది అఖరి గడువు అని , 26 న నామినేషన్ల పరిశీలన, 29వ తేది వరకు నామినేషన్లు ఉప సంహరణ ఉంటుందని పేర్కొన్నారు. మే 13వ తేదిన పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. జిల్లాలో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ కు నలుగురు ఏఆర్ఓ లను నియమించినట్లు తెలిపారు.

### పరకాల నియోజకవర్గంలో 239 , పశ్చిమలో 244 పోలింగ్ కేంద్రాలు.

పరకాల నియోజకవర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలు, వరంగల్ పశ్చి మ నియోజకవర్గంలో 244 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. పరకాల నియోజకవర్గంలో రెండు లక్షల ఇరవై రెండు వేల రెండు వందల అరవై ఆరు మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రెండు లక్షల 81 వేల 798 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో చేరేందుకు నామినేషన్లు వేసే రోజు వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

### 50 వేల రూపాయల లోపు నగదు దొరికితే...

50 వేల రూపాయలలోపు నగదు దొరికితే వాటికి సంబంధించిన సరైన ధ్రువ పత్రాలను ఉన్నట్లయితే వాటిని వదిలేస్తారని 50 వేలపై బడి 10 లక్షల రూపాయల నగదు వరకు తీసుకెళ్లితే తనిఖీ బృందాలు పట్టుకున్నట్లయితే నియమించిన జిల్లా అధికారుల కమిటీ సంబంధిత పత్రాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటుం దన్నారు.పది లక్షల రూపాయలకు పైగా పట్టుబడినట్లయితే ఆదాయ పన్న శాఖకు అప్పగిస్తామన్నారు. ఎన్నికల వ్యయానికి సంబంధించి అదే విధంగా ఎన్నికల నియమావళికి సంబంధించి ఏడు కమిటీ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిస్ట్రిక్ట్ ఇంటలిజెన్స్ కమిటీ, ఎంసిఎంసి కమిటీ, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్, డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ, డిస్ట్రిక్ట్ మీడియా సెల్ , డిస్ట్రిక్ట్ కంప్లైంట్ అండ్ మానిటరింగ్ సెల్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

### ఎన్నికల ఫిర్యాదుల కోసం 1800 425 1816....

ఎన్నికల ఫిర్యాదుల కోసం 1800 425 1816, 1800 425 1126 , 1950 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలపై ఉన్న పోస్టర్లు , కర పత్రాలు , కటౌట్లు, హోర్డింగ్‌లను 24 గంటలలోపు అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 72 గంటల్లోపు తొలగించాలని సూచించారు.

### ఎన్నికల నిర్వహణ కు కేంద్ర బలగాలు : సిపి అంబర్ కిషోర్ ఝూ

ఎన్నికల నిర్వహణకు మూడు కంపెనీల కేంద్ర బలగాలు వచ్చాయ ని , 10 కంపెనీల వరకు కేంద్ర బలగాలు వస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. కేంద్ర బలగాలతో సమస్యాత్మక ప్రాంతాలలో రూట్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు సిపి తెలపారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరిం చాలన్నారు. మీడియా సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వైవి గణేష్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా అనాధ ఆశ్రమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హనుమకొండ టౌన్, మార్చి17, మేజర్ న్యూస్ : హన్మకొండ జిల్లా సుబేదారి అనాధ ఆశ్రమ హాస్టల్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 1979-80 లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 35ఏళ్ల తరువాత మొదటిసారిగా కలుసుకున్నారు.100 మంది పూర్వ విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి వచ్చి ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు. కుటుంబ సభ్యులను ఒకరినొకరు పరిచయాలు చేసుకున్నారు. అనంతరం హాస్టల్ లో తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు.అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి తమ జ్ఞాపకాలను, అనుభవాలను కుటుంబ సభ్యుల పరిచయాలతో తమకున్న కాలాన్ని గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి జిల్లాకు ఒక అనాధ ఆశ్రమ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి రవీందర్, శనిగారపు సురేష్, వెంకటేష్, రంజిత్ కుమార్, పి. వెంకన్న, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన ఏకలవ్య సంఘం బాధ్యులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఏకలవ్య సంఘం చెన్నారావుపేట మండల బాధ్యులు ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ వరెడ్డికి పుష్ప గుచ్ఛం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మధవరెడ్డికి చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉండబడిన ఏకలవ్య కుల సంఘం భవన నిర్మాణం అసం పూర్తిగా ఉందని కుల సంఘానికి ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి ఏకలవ్య కుల సంఘం భవన నిర్మాణానికి కృషి చేయాలని ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి విన్నవించగా సానుకూలంగా స్పందించారని మండల అధ్యక్షులు పులిశేరు జంపయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం సభ్యులు పులిశేరు రాజేందర్, పులిశేరు వెంకటేష్, పల్లకొండ మల్లయ్య, సారయ్య, నర్సయ్య, సురేష్, సాంబరాజు, కట్ట రాకేష్, పాల్గొన్నారు.

# తెలంగాణలో బిఎల్ఎఫ్‌తోనే ప్రత్యామ్నాయ రాజకియం

### యంసిపిఐ పార్టీ పొలిట్ బ్యూరో

### కామ్రేడ్ వల్లేపు ఉపేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, మార్చి 17, మేజర్ న్యూస్ : తెలంగాణలో బి ఎల్ ఎఫ్ తోనే ప్రత్యామ్నాయ రాజకియం ఏర్పడుతుంది అని యంసిపిఐ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లేపు ఉపేందర్ రెడ్డి అన్నారు. యంసిపిఐ(యు)హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం గడ్డం నాగార్జున అధ్యక్షతన హన్మకొండ కిషన్ పురలో నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా యంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపెందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకర అంశం మతోన్మాదం ,పాసిజమని ఇది బిజెపి పాలిస్తున్న పది సంవత్సరాలలో మరింత బలపడిందని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించడమే సామాజిక, వామపక్ష శక్తుల తక్షణ కర్తవ్యం అని అన్నారు. నేడు వామపక్ష సామాజిక శక్తుల చైతన్య కార్యక్రమాలు బలహీనత వలన దేశంలో




మతోన్మాదం ఫాసిస్టు విధానాలతో ప్రజలను విచ్ఛిన్నం చేసే పాలకులు పుట్టు కొస్తున్నారని అన్నారు. దేశంలో మతం కులం పేరుతోనే కాకుండా ఆర్థిక విధానాలతో ప్రజలను దీనస్థితి కూడా చేరుస్తున్నారని ఆరోపించారు. ఈ పది సంవత్సరాలలో బిజెపి యొక్క మత ఆర్థిక విధానాలను బలపరిచిన రాజకీయ పార్టీలు కూడా ప్రజలను దేశాన్ని విభజించు పాలించనే విధంగా ఉన్నాయని బిజెపి దాని బలపరిచే పార్టీల విధానాలను రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎండ కట్టాలని ప్రజలను చైతన్యం చేసే సామాజిక వామపక్ష శక్తుల కర్తవ్యం మరింత కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్. హంస రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నీల రవీందర్, మాస్ సావిత్రి జిల్లా కమిటీ సభ్యులు వక్కళ కిషన్, మంద భద్రయ్య, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 17 , మేజర్ న్యూస్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని , ప్రతి అంశం ఎన్నికల నిబంధనలకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, సువిద యాప్ ద్వారా ఆయా పార్టీల సభలు, సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొందవచ్చని అన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను సమర్పించాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు కమిటీల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలు వారి ద్వారా రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్ నుండి పాంప్లెట్ వరకు ప్రింటింగ్ చేసే ప్రతి దానిపై ప్రెస్ పేరు, సెల్ ఫోన్ నెంబర్, తదితర వివరాలను తప్పక అచ్చువేయాలని, ఆ దిశగా స్పష్టమైన ఆదేశాలను ప్రింటింగ్ ప్రెస్ లకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్, షామియానా , దివ్యాంగుల కొరకు ర్యాంపులు, వీల్ చైర్ మొదలగు మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్ని 24 గంటల లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రైవేట్ లో ఉన్న వాటిని 72 గంటల లోపు తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారుల నివాసాల గోడలపై ఎలాంటి రాజకీయ ప్రచార గోడ ప్రతులు కరపత్రాలను అంటించ కూడదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కరపత్రాలను తీసుకొని వచ్చి ప్రచారం చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు, సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యంలో పండగ లాంటివి అని అన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తామన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, శ్యాంసుందర్, రజినీకాంత్, నేహాల్, లక్ష్మణ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాశాఖ అధికారిని రత్నమాల

### నేటి నుండి పదవ తరగతి పరీక్షలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారిని రత్నమాల ఆదివారం తెలిపారు. నేడు సోమవారం నుండి ఈ నెల 30 వరకు పదవ తరగతి పరీక్షలు కొనసాగుతాయన్నారు. చెన్నారావుపేట మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం, అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్ లో ఒక పరీక్ష కేంద్రంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో 129 మంది విద్యార్థులు, అమీనాబాద్ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 240 మంది విద్యార్థులు మొత్తం 369 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. చెన్నారావుపేట జిల్లా పరిషత్ పరీక్ష కేంద్రంలో డివో గా వెంకట్రాం నరసయ్య, సిఎస్ గా పాపమ్మ, అమీనాబాద్ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో డివోగా చంద్రమౌళి, సిఎస్ గా ప్రసన్న లక్ష్మిలు వ్యవహరిస్తారన్నారు. అదేవిధంగా చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో 7గురు ఇన్విజిలేటర్లు, అమీనాబాద్ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 12 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థులు మాస్ కాపియింగ్ పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆమె కోరారు.

## ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణం



తొర్రూర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): ఎరుకల సామాజిక వర్గ అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమని ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి శైలజ కృతజ్ఞతలు తెలిపారు.ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వీరస్వామి తో కలిసిశైలజ మాట్లాడుతూ....స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు కావస్తున్నా ఎరుకల సామాజిక వర్గం నేటికీ అభివృద్ధి చెందలేదని, కనీస వసతులు లేకుండా దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. ఎరుకల సమస్యలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అనది కాలంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిందని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా పోరాడుతున్నప్పటికీ ఏ ప్రభుత్వం తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పందుల పెంపకం, బుట్టల అల్లకం ద్వారా వచ్చే అరకొర మొత్తంతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఎరుకలు .జీవనం, సాగిస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ కు రూ. 500 కోట్లు, కేటా యించడం తో పాటు, సామాజిక వర్గ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్. రాగ .మల్లయ్య, ఉపాధ్యక్షుడు .రాయ పురం.. శ్రీను,, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు. నడిగడ్డ. సావిత్రి, నాగమణి, మానస, మాదగాని రమ,, పెద్ద వంగర,, మరిపెడ,, కేసముద్రం ,మండల అధ్యక్షులు. మాదగాని .వెంకన్న,, అంగటి .రమేష్, వెంకన్న,, మహిళ నాయకురాళ్లు, సాలమ్మ,, ముత్తిలింగమ్మ, ,వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.